

19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 26 ఫిబ్రవరి 2025 పేజీలు : 8

### జాతరకు వచ్చే భక్తులకు

## ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి

- జిల్లాలోని ఆలయాలలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 25 :** జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని, జిల్లాలోని ఆలయాలలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిదిలోని పెంబట్ల కోనాపూర్ గ్రామంలో గల పుణ్యక్షేత్రం దుబ్బ రాజన్న స్వామి, మల్లాపూర్ మండల కేంద్రంలో గల కనక సోమేశ్వర స్వామి జాతరల సందర్భంగా ఏర్పాట్లను ఎస్పీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భంగా జరిగే జాతరకు ఆలయాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఆలయ పరిసరాల్లో, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని సూచించారు. దర్శనానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటిస్తూ స్వామి వారిని దర్శించుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.అనంతరం ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ సీఐ కృష్ణరెడ్డి , సారంగాపూర్ ఎస్ఐ దత్తాద్రి, మల్లాపూర్ ఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 14 నెలల పాలనపై ఎమ్మెల్సీ ఎన్నికలే

## రెఫరెండంగా తీసుకుందామా?

- సీఎం వస్తే...టీచర్లకు డీఏలు, జీపీఎఫ్ పైసలు, రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ ప్రకటిస్తారని భావించినం
- ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు, నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాలపై ప్రకటన చేస్తారని యువత ఆశించింది
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శ



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 25 :** "మొన్న జరిగిన ఇండియా పాకిస్తాన్ ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్ లో ఇండియా గెలిచింది. బీజేపీది ఇండియా జట్టు. పాకిస్తాన్ గెలిస్తే సంబురాలు చేసుకునే ఎంఐఎంతో అంటకాగుతున్న కాంగ్రెస్ ది పాకిస్తాన్ జట్టు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మ్యాచ్ లోనూ గెలుపు బీజేపీదే. పాకిస్తాన్ ను చిత్తు చేసి తీరుతాం" అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ 14 నెలల పాలన బాగుందని విర్రవీగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను రెఫరెండంగా తీసుకునేందుకు సిద్దమా? అని సవాల్ విసిరారు. తెలంగాణసహా ఏ గ్రామానికి, ఏ మున్సిపాలిటీ, కార్పొరేషన్ కు కేంద్రం ఎన్ని నిధులిచ్చింది? రాష్ట్రం ఎంత ఖర్చు చేసిందనే వివరాలపై లెక్కా పత్రంతో సహా బహిరంగంగా చర్చించేందుకు సిద్ధమని సవాల్ విసిరారు. తాము గతంలోనే సవాల్ చేస్తే సీఎం తోకముడిచిన విష యాన్ని గుర్తు చేశారు.ఈరోజు

2లో

### పరిచయం అవసరం లేని

## విద్యావేత్త నరేందర్ రెడ్డి

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని గెలిపించాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 25 :** పరిచయం అవసరం లేని విద్యావేత్త అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిఅని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని గెలిపించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి అన్నారు.మంగళవారం ఇందిరాభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనకు అర్హత కల్పిం చడంలో లక్షల మందిని తీర్చిదిద్దిన ఘనత అల్ఫోర్స్ న రేందర్ రెడ్డికి దక్కుతుందన్నారు. 2019 ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు రాజకీయాలకు అతీతంగా అండగా నిలిచి పట్టభద్రుల ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారని, నాడు ప్రశ్నించే గొంతుకగా ఉద్యోగ, ఉపాధ్యాయ,

2లో

### భవిత కేంద్రాల ద్వారా

## దివ్యాంగులకు మనోవికాసం

- కేంద్రాల నిర్వహణకు మరిన్ని సౌకర్యాలు
- విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 25 :** భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగ చిన్నారుల్లో మనోవికాసం అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రవ్యాప్తం గా అన్ని భవితా కేంద్రాలలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా అన్నారు.మానకొండూరులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గల భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి మంగళవారం సందర్శించారు.విద్యార్థుల తల్లిదండ్రులతో, భవిత కేంద్రంలోని సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. భవితా కేంద్రాల నిర్వహణకు కావలసిన అవసరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. అక్కడి దివ్యంగా విద్యార్థులతో ముచ్చటించారు. టీచింగ్ మెటీరియల్ ను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో గల రాష్ట్రంలోని అన్ని భవిత

2లో

## పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు

**-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ గోదావరిఖని ఫిబ్రవరి 25 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ ఏరియాలోని పెద్దపల్లి మంచిర్యాల జిల్లాల పరిధిలో పట్టభద్రుల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ తెలిపారు. రెండు జిల్లాలలో 108 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి జోన్ వ్యాప్తంగా ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 50, లొకేషన్లు 15 మొత్తం పోలింగ్ స్టేషన్లు 50, మంచిర్యాల జోన్ వ్యాప్తంగా ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు. 58, లొకేషన్లు 21 మొత్తం పోలింగ్ స్టేషన్లు 58లి అన్ని పోలింగ్ స్టేషన్లకు నెంబర్ మార్క్ చేయడం జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి 560 మంది పోలీస్ అధికారులు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, ఏసీపీలు డివిజన్ పరిధిలో బందోబస్తు పర్యవేక్షణ చేస్తారని పోలీస్ కమిషనర్ తెలిపారు. 25 సాయంత్రం 4:00 గంటల నుండి,28 ఉదయం 8:00 గంటల వరకు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల చుట్టూ 163 బి ఎన్ ఎస్ ఎస్-2023 సెక్షన్ అమలు చేస్తున్నట్లుగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ మంగళవారం నాడు ఉత్తర్వులు జారీ చేసినారు.పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల చుట్టూ 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలులో ఉంటుందని, ఐదురు కన్నా ఎక్కువ మంది గుంపులుగా తిరగరాదని తెలిపారు. పార్టీల జెండాలతో ప్రచారం చేయరాదని,మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదు, పాటలు ఉపన్యాసాలు ఇవ్వకూడదన్నారు.అదేవిధంగా ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటివి నిర్వహించడం నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణ జరగడానికి అందరూ సహకరించాలని సిపి ఈ సందర్భంగా కోరారు.

## ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించుకునే బాధ్యత మనది



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) ఫిబ్రవరి 25 :** ఈనెల 27న జరుగనున్న ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎం ఎల్ సి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి ని మొదటి ప్రాధాన్య ఓటువేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపి గారు కిషన్ జి కోరారు. విద్యావంతుడు ఎందరికో విద్యనందించి ఉన్నత శిఖరాలను చేరుకునేట్లు చేసిన నరేందర్ రెడ్డి శాసనమండలిలో ఉండటం అవసరమని బావించి కాంగ్రెసు పార్టీ నరేందర్ డ్డిని ఎంపిక చేసిందని, అందువల్ల నరేందర్ రెడ్డకి పట్టబద్రులు పట్టంకట్టాలని, అలాగే శ్రీధర్ బాబు సూచించిన వ్యక్తి కనుక గ్రాడ్యుయేట్లు అందరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓట్లు వేయాలని, నరేందర్ మాన్యఫెస్టో తూచ తప్ప అమలు చేస్తారని ఈ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ బిసి సేల్ ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ, బీసీ సెల్ నేతలు అయిలి శ్రీనివాస్, మాచీడి రవితేజ గౌడ్, బండారి ప్రసాద్, గుండా రాజు, పర్సవేన మోహన్, మంథని సురేష్ లు గ్రాడ్యుయేట్లకు విజప్తి చేశారు.

## వేములవాడ మహా శివరాత్రి వేడుకలకు సింగరేణి రెస్క్యూ బృందం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 25 :** వేములవాడలోని శైవ క్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలలో సింగరేణి రెస్క్యూ బృందం తమ యొక్క సేవలను అందించడానికి రామగుండం రెస్క్యూ స్టేషన్ నుండి బయలుదేరి వెళ్లారు.శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఇ.ఓ విజ్ఞప్తి మేరకు సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. బలరాం ఐఆర్ఎస్ గారి ఆదేశాల మేరకు 18 మంది తో కూడిన రెస్క్యూ బృందం వేములవాడ కు వెళ్లారు.వారు 3 రోజులు పాటు దైవ దర్శనం కోసం వచ్చే భక్తులకు రెస్క్యూ కవరేజ్ మరియు ప్రధమ చికిత్స సేవలు అందించడం జరుగుతుంది.

### 14 నెలల పాలనపై ఎమ్మెల్సీ ఎన్నికలే

# రెఫరెండంగా తీసుకుందామా?

**మొదటి పేజీ తరువాయి...**
ఉదయం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకట రమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్పలతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సంజయ్ ఏమన్నారంటే.....ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పేరుతో తెలంగాణలో ఇండియా టీం, పాకిస్తాన్ టీం మధ్య మ్యాచ్ జరగబోతోంది. ఇండియా గెలవాలనుకుంటే బీజేపీకి ఓటేయండి. పాకిస్తాన్ గెలవాలనుకుంటే కాంగ్రెస్ కు ఓటేయండి. బీజేపీ గెలిస్తే పట్టభద్రుల, టీచర్ల ఆకాంక్షలను నెరవేరుస్తాం.మీ సమస్యలపై నిరంతరం పోరాడుతూ సర్కార్ మెడలు వంచేది బీజేపీయే అనుకుంటే మాకు మద్దతివ్వండి. మీకు ఏ కష్టమొచ్చినా బీజేపీ అండగా ఉంటుంది. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిల ఇప్పించేలా మీతరపున కొట్లాడుతోంది బీజేపీయే.

## భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు మనోవికాసం

**మొదటి పేజీ తరువాయి...**
కేంద్రాల్లో ఒకే టైం టేబుల్, సిలబస్ ను నిర్ణయించి అమలు చేస్తామని అన్నారు. భవితా కేంద్రంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ప్రత్యేక డైరీని నిర్వహించాలన్నారు. అవసరమైన టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ సమకూరుస్తామని తెలిపారు.జిల్లా యంత్రాంగం తరపున భవిత కేంద్రాల్లో రెయిలింగ్ తో కూడిన ర్యాంపులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి భవితా కేంద్రంలో అక్కడ పనిచేస్తున్న సిబ్బంది వివరాలతో కూడిన బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైన కేంద్రంలో స్పీచ్ థెరపిస్టుని నియమించుకోవాలని, అవసరమైన సౌకర్యాలను సమకూర్చుకోవాలని తెలిపారు. భవిత కేంద్రం పరిధిలోని వి.వోలు సందర్శించి సేవలను పరిశీలించాలని అన్నారు. అన్ని భవిత కేంద్రాలకు రంగులు వేయించాలని, తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. అవసరమైన చోట స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లను నియమించాలని కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు,క్వాలిటీ కోఆర్డినేటర్అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**దివ్యాంగుల పునరావాస కేంద్రం పరిశీలన**

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోని ముస్తలాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా జిల్లా కలెక్టర్ పమేలాసపతి తో కలిసి సందర్శించారు. పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఏయే కారణాలవల్ల పిల్లలను పునరావాస కేంద్రానికి పంపిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది బోధిస్తున్న అంశాలను, ఫీల్డ్ సిబ్బంది తీసుకుంటున్న చర్యలను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్యం దిశగా ముందుకు సాగాలి ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా**

కరీంనగర్ లోని మల్కాపూర్ రోడ్ లో గల ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలను విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి సందర్శించారు. పాఠశాలలోని కంప్యూటర్ గదిని, తరగతి గదులు, విద్యార్థుల హాస్టల్ సముదాయం, డైనింగ్ హాల్ పరిశీలించారు.అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఆత్మవిశ్వాసం ముందు వైకల్యం అడ్డురాదని అన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన తబలా వాయిద్యం పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, విద్యాధికారి జనార్ధన్, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి పాల్గొన్నారు.

## పరిచయం అవసరం లేని విద్యావేత్త నరేందర్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**
నిరుద్యోగుల తరుపున శాసనమండలిలో అందరి సమస్యలను చర్చకు తీసుకవచ్చానన్నారు. ఎమ్మెల్సీగా తన బాధ్యత, కర్తవ్యం నేరవేర్చిన సంతృప్తి తనకు ఉందన్నారు. శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీ ఏకైక సభ్యునిగా అత్యధిక సమయాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్సీగా మళ్లీ ఎమ్మెల్సీగా పోటీ చేస్తానని అనుకోవడం సహజమే అయినప్పటికి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఆశించిన ఫలితం పొందకపోవడంతో ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు తాను ఆసక్తి చూపలేదన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా అల్ఫోర్స్ నరేందర్రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం అవకాశం కల్పించిందని, నిరుద్యోగ యువత, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఫిబ్రవరి 27న జరిగే ఎన్నికల్లో అల్ఫోర్స్ నరేందర్రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 56వేల ఉద్యోగాలను కల్పించామని, త్వరలోనే జాబ్ క్యాలెండర్ అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, గాజెంగి నందయ్య, గాజుల రాజేందర్, జున్ను రాజేందర్, సిరాజోద్దీన్ మన్సూర్, ముకస్సర్ అలీ సహల్, భీరం రాజేశ్, తోపారపు రజినికాంత్, నాగేంద్ర, ఆసీమ్ సవాన్,అద్నాన్, నవీన్, అతాఉల్లా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ ఐకేపీ కార్యాలయంలో చోరీ

**- చోరీకి గురైన ట్రాక్టర్,కాజాల కుట్టు మిషన్**
**- ముస్తాబాద్ ఐకెపిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన**




**చురకలు విలేకరి,ముస్తాబాద్, ఫిబ్రవరి 25 :** ముస్తాబాద్ ఐకేపీ కార్యాలయంలో దొంగలు పడ్డారు.ఐకెపి ఆవరణంలో ఉన్న ట్రాక్టర్,కాజాల కుట్టు మిషన్ దొంగిలించారు.వివరాల్లోకి వెళితే.. ముస్తాబాద్ ఇందిర క్రాంతి పథంలోని ట్రాక్టర్ను దొంగలు దొంగిలించారు.రూ 5 లక్షల విలువైన ట్రాక్టర్ చోరీకి గురైన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.ఐకెపి ఏపిఎం దేవరాజు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.నాలుగేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం ఐదు లక్షలు వేచించి ఐకెపి ఆధ్వర్యంలో ట్రాక్టర్ ను రైతులకు అద్దెకిచ్చేందుకు ఏర్పాట్లు చేశారు.అయితే నాటి నుంచి ఇప్పటివరకు రైతులకు అద్దెకి ఇవ్వకపోగా.. ఐకెపి కార్యాలయం పక్కనే ఉన్న షెడ్డులో నాలుగేళ్లుగా వృధాగా ఉంటుంది.ఇదే అదునుగా భావించిన దొంగలు.. షెడ్ వెనకా భాగంలో ఉన్న షట్టర్ ద్వారా లోపలికి ప్రవేశించి ట్రాక్టర్ను ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు.గత బుధవారం రోజున ఐకెపి ఆవరణలో ఉన్న ట్రాక్టర్,కాజాల కుట్టు మిషన్ లేదు.దీంతో ఐకెపి ఏపీఎం దేవరాజుముస్తాబాద్ పోలీసులను ఆశ్రయించాడు. ఐకెపి లో ఉన్న ట్రాక్టర్ కాజాల కుట్టు మిషన్ అపహారాలకు గురైనట్లు ముస్తాబాద్ ఎస్సై గణేష్ కు తెలుపగా సంఘటన స్థలాన్ని సీఐ మొగలితో ముస్తాబాద్ ఎస్సై గణేష్ పరిశీలించారు.డాగ్ స్క్వాడ్ క్లూస్ టీం ఆధారాలు సేకరించారు ఎస్సై మాట్లాడుతూ ట్రాక్టర్ ఆచూకీ తెలిపిన వారు సమాచారం ఇవ్వాలని కోరారు.

# రోళ్లవాగు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసేదెన్నడో...?

**-కళకళలాడాల్సిన రోళ్లవాగు నీళ్లు లేక ఎండిపోయింది**
**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 25 :** బీర్పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎప్పుడు పూర్తి చేస్తారని, కళకళలాడాల్సిన గోళ్లవాగు నీళ్లు లేక ఎండిపోయిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళవారం బీర్ పూర్ రోళ్లవాగు ప్రాజెక్టును బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావు, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంతతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర సమయం గడిచినా గోళ్లవాగు ప్రాజెక్టును పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. నాడు బిఆర్ఎస్ హాయంలో 2017లో ప్రారంభించిన రోళ్లవాగు ప్రాజెక్టు పనులను 95శాతం వరకు బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే పూర్తి చేశామని, మిగిలిన పని ఒక్క షెట్టర్ పెట్టడమేనవి, షెట్టర్ పెట్టడం వలన ప్రాజెక్టు కింద ఉన్న బీర్పూర్, ధర్మపురి మండలాలకు అనేక గ్రామాల కు పుష్కలంగా నీళ్లు లభించే అవకాశం ఉందన్నారు. 15 నెలల్లో ఒక్క షెట్టర్ పెట్టడానికి చొరవ తీసుకొని ప్రభుత్వాన్ని చూస్తామని, ఇది అవగాహన లేని ప్రభుత్వమన్నారు. జగిత్యాల జిల్లా ప్రజాప్రతినిధులకు చిత్తశుద్ధి లేదని, గోదావరి నదిలోకి 1 టిఎంసి నీరు విడుదల చేస్తామని వాగ్దానం చేసి, కేవలం అర టిఎంసి నీరు మాత్రమే విడుదల చేశారని, మిగిలిన అర టిఎంసి నీటిని విడుదల చేస్తే రెండు తడులకు మాత్రమే సరిపోతుందని, ఆతర్వాత సాగు నీటి సంగతి ఏమిటని. పంటలు ఎండిపోతే రైతులకు ఎవరు సమాధానం చెబుతారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు యూరియా కోసం సొసైటి వద్ద చెప్పులు వరుసలో పెట్టే పరిస్థితి తెచ్చారని, పోలీసులను పెట్టి రైతులకు యూరియా అమ్మే పరిస్థితి వచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి సమీక్షించి రోళ్లవాగు ప్రాజెక్టు పనులను పూర్తి చేసి, ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అయ్యోరి రాజేష్, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**-పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ ఆక్ట్ అమలు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 25 :** ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలలో శాంతి భద్రతలు సమర్థవంతంగా అమలు అయ్యేలా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. మంగళ వారం జిల్లాలోని ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పీ స్వయంగా పరిశీలించి భద్రత పరంగా చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరిచే ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ స్వేచ్ఛగా, పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో సాగేందుకు పోలీస్ శాఖ విస్తృత ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 71 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో 53 పట్టభద్రులు,18 ఉపాధ్యాయ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బిఎన్ఎస్ఎస్ ఆక్ట్ అమలులో ఉంటుందని, 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని ఎవరైనా ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యనైనా తీవ్రంగా పరిగణిస్తామని తెలిపారు. ఎవరైనా ఎన్నికల నియమాలు ఉల్లంఘించినట్లు గమనించిన వెంటనే డయల్ 100 నంబర్కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐ రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ అడ్లూరి





**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 25 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి ఆలయం, పవిత్ర గోదావరి తీరంలో బుధవారం జరిగే శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను మంగళవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమా ర్ పరిశీలించారు.అనంతరం కోటేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలునిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా కోటిలింగాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా చూడాలని,అన్ని శాఖల అధి కారులు సమన్వయంతో పనిచే సి శివరాత్రి ఉత్సవాలను ఘనం గా నిర్వహించాలని సూచించా రు.మేఘా ప్రైవేటు కంపెనీ సహ కారంతో నూతనంగా ఏర్పాటు చేసిన బట్టలు మార్చుకునే షెడ్డు ను విప్ అడ్లూరిప్రారంభించారు.భక్తుల సౌఖర్యార్థం దుస్తుల మా ర్పిడి షెడ్ ను నిర్మించిన ప్రైవేట్ కంపెనీ యాజమాన్యాన్ని విప్ అడ్లూరి అభినందించారు. అదే విధంగా సిఎస్ఆర్ ఫండ్స్ తో ధర్మపురి శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం,కోటిలింగాలదేవస్థానంతదితర ఈ ప్రాంత అభివృద్ధి పనులకు వినియోగించాలని, ఎన్నికల అనంతరం మేఘా కంపెనీ డైరెక్టర్ ను కలిసి సి ఎస్ ఆర్ నిధులను ఈ ప్రాంత అభి వృద్ధికి కేటాయించాలని కోరను న్నట్లు అడ్లూరి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించాలి



**చురకలు విలేకరి, మెట్పల్లి,ఫిబ్రవరి 25 :** పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్రెడ్డిని గెలిపించాలని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.వి.నరేందర్రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని, యువత, నిరుద్యోగుల సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్న వ్యక్తి నరేందర్ రెడ్డి అని, ఫిబ్రవరి 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.వి.నరేందర్రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మెట్పల్లి ఏఎంసి చైర్మన్ కూన గోవర్ధన్, నాయకులు వాకిటి సత్యం రెడ్డి, రుత్త నారాయణ, ఖుతుబోద్దీన్ పాష, చిన్నారెడ్డి, మారుతి, రాజశేఖర్రెడ్డి, రాకేష్, అశోక్, పవన్, సాగర్, సుదర్శన్, జాఫర్, రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్, నరేష్,రాజయ్య, నరేష్, మల్లేష్, ప్రశాంత్, సమీర్, సాయితేజ,ప్రణయ్, వినిక్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఆశీర్వదించండి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 25 :** పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనను ఆశీర్వదించాలని స్వతంత్ర అభ్యర్థి గుయ్య సాయికృష్ణ అన్నారు. మంగళవారం మెట్పల్లి బార్ అసోసియేషన్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో భారత చైతన్య యువజన పార్టీ తరుపున ఎమ్మెల్యే, ఎంపిగా పోటీ చేశానని, గల్ఫ్ ఎక్విపో, మైగ్రాంట్స్ రైట్స్ ఫోరంలో సేవలందించానని, ఫిబ్రవరి 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## రైతువేదికలో రైతునేస్తం కార్యక్రమం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఫిబ్రవరి 25 :** కొడిమ్యాల మండలంలోని పూడురు రైతువేదికలో మంగళవారం రైతునేస్తం కార్యక్రమాన్ని ఏవో జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు చెరుకు పంటలో యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. రైతులు పలు సందేహాలను శాస్త్రవేత్తలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రాజేష్, శ్రీలత, గ్రీష్మ, ప్రశాంత్, రైతులు వెల్మల రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పోరాటం

**-సిపిఎస్ రద్దుకు కృషి చేస్తా**
**-ఉపాధ్యాయులు నిజాయితీతో ఓటేయండి**
**-టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 25 :** గత 36 ఏండ్లుగా ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడానని, తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే శాసన మండలిలో ఉపాధ్యాయుల గొంతుకనై ప్రశ్నిస్తానని కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై. అశోక్ కుమార్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీతో మన హక్కుల కోసం పోరాడుతున్న నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీగా గెలిపిస్తే సిపిఎస్ రద్దుకు కృషి చేస్తానని, కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేసేలా ప్రభుత్వంతో పోరాడు తానని హామీ ఇచ్చారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు చెల్లింపు, హెల్త్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ వసతి గృహ భవనాల నిర్మాణాలు, తదితర సమస్యల పరిష్కారంలో ముందుంటానని హామీ ఇచ్చారు. శాసన మండలిలో ఉపాధ్యాయుల పక్షాన పోరాడే అవకాశాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నబోయిన తిరుపతి, బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కాంపెల్లి లక్ష్మన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కోసం నిరంతరం పోరాడే వ్యక్తి అశోక్ కుమార్ గెలుపుకు సంఘాలకు అతీతంగా ఉపాధ్యాయులు ఓటేయాలని కోరారు. కార్పొరేట్ సంస్థలకు చెందిన వ్యక్తులు గెలిస్తే ప్రభుత్వ విద్య నిర్వీర్యం చేస్తారని, ప్రభుత్వ పాఠశాలలో పని చేసే గెజిటెడ్ హెచ్ఎం, నిరంతర పోరాట నాయకులు అశోక్ కుమార్ అభ్యర్థిత్వాన్ని బలపరచి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ పోచయ్య, పర్శరాములు గౌడ్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు జీవన్ రాజు, సీనియర్ ఉపాధ్యాయులు కోల రాజమల్లు, విశ్రాంత ఎంఈఓ డానియల్, సీనియర్ విశ్రాంత ఉపాధ్యాయులు దేవదానం, సీనియర్ విశ్రాంత హెచ్ఎం నేదునూరి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థి అంజిరెడ్డి కోసం

# బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహారెడ్డి ప్రచారం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 25 :** బిజెపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో బార్ కౌన్సిల్ మంగళవారం రోజున ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కోసం జిల్లా కోర్టులో చేపట్టిన ప్రచార కార్యక్రమంలో బార్ కౌన్సిల్ చైర్మన్ వి. నరసింహారెడ్డి పాల్గొని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి న్యాయవాదులందరినీ కలిసి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. దేశ భద్రత , ప్రజా సంక్షేమం , అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. బిజెపిప్రభుత్వ విధానాలు, నిర్ణయాలతో ప్రపంచంలోనే దేశానికి ఓ ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. ఇవన్నీ తనను బిజెపి వైపు అడుగులు వేయడానికి ఆకర్షితున్ని చేశాయన్నారు. పట్టభద్రులు, న్యాయవాదుల సమస్యల పరిష్కారం కేవలం బిజెపితోనే సాధ్యమవుతుందని , అందుకే జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులంతా బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. న్యాయవాదుల సంక్షేమం, అభివృద్ధి తోపాటు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడానికి బిజెపి కట్టుబడి పనిచేస్తుందన్నారు.కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జిల్లా కోర్టులో డిజిటల్ లైబ్రరీ కోసం రూ .15 లక్షలునిధులు మంజూరు చేయించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి లీగల్ సెల్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ , లీగల్ సెల్ ప్రతినిధులు , బిజెపి అడ్వకేట్లు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ అకౌంట్లు బ్లాక్ చేస్తున్నారని ఎంఎల్ సి అభ్యర్థి గవ్వల శ్రీకాంత్ ఫిర్యాదు




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 25 :** గత వారం పది రోజుల నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీ గవ్వల శ్రీకాంత్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గవ్వల లక్ష్మి సోషల్ మీడియా బ్లాక్ చేయడం జరిగింది.ఉపాధ్యాయులను ఉద్యోగులను నిరుద్యోగులను ఏ విధంగా మోసం చేస్తున్నారో చెప్పడం కూడా తప్పేన ఉద్యోగ నోటిఫికేషన్లు లేవు ఉన్న ఉద్యోగాలు ఎప్పుడు ఊడిపోతాయో తెలియదు ఉద్యోగుల సమస్యలు అన్న వాటిని పరిష్కరించే వాళ్ళు లేరు వీటన్నిటినీ ప్రశ్నిస్తే సోషల్ మీడియా బ్లాక్ చేస్తారా.మేము చేస్తున్న ప్రచారాన్ని తట్టుకోలేక సోషల్ మీడియాను బ్లాక్ చేస్తున్నారని గవ్వల శ్రీకాంత్ అన్నారు.ఎలక్షన్ కమీషన్ కి కూడ మా పార్టీ వాళ్ళు కంప్లీట్ చేస్తున్నట్లు గవ్వల శ్రీకాంత్ తెలిపినారు. పట్టభద్రులారా ఉపాధ్యాయ ఉద్యోగులు మేదావులు మీరు ఆలోచించండి మన జీవితాలను బతుకులను మార్చే ఎన్నికలు ఇవి పార్టీల ఎన్నికలు కావు మీ కొరకు మీ సమస్యలను మా సమస్యగా భావించి కొట్లాడి పరిష్కరించడానికి ఒక అవకాశం ఇవ్వాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గవ్వల శ్రీకాంత్ Sl. No.5 కి మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గవ్వల లక్ష్మి Sl.No.3 కి మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం



**-ప్రయాణికులకు ఇబ్బందిగా మారిన ఆర్టీసీ ప్రయాణం**
**-సమయపాలన పాటించని ఆర్టీసీ**

**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 25 :** ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం ప్రయాణికులకు ఇబ్బందిగా మారిన ఆర్టీసీ ప్రయాణం సమయ పాలన పాటించని ఆర్టీసీ సిబ్బంది. కరీంనగర్ నుండి జమ్మికుంట పట్టడా నికి రోడు మార్గం ద్వారా నడిచే ఆర్టీసీ బస్సులు సమయ వేళకు రాకపోవడంతో ప్రయాణికులు పడరాన్ని పాట్లు పడుతున్నామని వాపోతున్నారు.ఒకేసారి మూడు నాలుగు బస్సులు రావడంతో కరీంనగర్,జమ్మికుంటవైపువెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది ఏర్పడుతుంది. మంగళవారం వీణవంక బస్టాండ్ వద్ద ఒకేసారి 3 బస్సులు జమ్మికుంట వైపు రావడంతో కరీంనగర్ వైపు వెళ్లే ప్రయాణికులకు గంటల కొద్ది సమయం వేసి చూసే పరిస్థితి ఏర్పడింది.ఆర్టీసీ అధికారులకు సమాచారమిచ్చిన ప్రయో జనం లేదని ప్రజలు ప్రయాణి కులు అంటున్నారు.ఇప్పటికైనా ఆర్టీసీ అధికా రులు స్పందించి ఆర్టీసీ బస్సులు టైం టు టైం వచ్చే విధంగా చర్యలు తీసు కోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఉగాది పురస్కారాలకు దరఖాస్తులకు ఆహ్వానం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 25 :** వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ (వి.ఎస్.ఎస్. ఎస్). వారి ఆధ్వర్యంలో,విశ్వసనామ సం? ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని, ఉభయ తెలుగు రాష్ట్రాలలో.పలు రంగాలలో సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు, పండితులకు, కవులకు, కళాకారులకు, సంగీత, సాహిత్య, నృత్య, చిత్రలేఖన, శిల్ప, జానపద, మిమిక్రీ, ఇంద్రజాల, హరికథ, బురక్రథ, ఒగ్గుకథ, కోలాటం విద్య, వైద్య రంగాలలో సేవలందిస్తున్న వారికి. జాతీయస్థాయి మానవత వెలుగు అవార్డ్స్ - 2025 .ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని. గోదావరిఖని కి చెందిన వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్, లయన్ డాక్టర్, సురభి శ్రీధర్ తెలిపారు. ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకునేవారు మార్చి 25 లోపు దరఖాస్తు చేసుకోవాలని.మరిన్ని వివరాలకు 8977748838 నెంబర్ ను సంప్రదించగలరని సురభి శ్రీధర్ తెలిపారు.

## ఘనంగా మనోహర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 25 :** పెద్దపల్లి బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గౌరవ శ్రీ దాసరి మనోహర్ రెడ్డి గారి ముందస్తు జన్మదిన సంబరాలు, అర్ధరాత్రి కమాన్ వద్ద కేక్ కట్ చేసి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు ఖదీర్ ఖాన్, వార్డు అధ్యక్షులు వెన్నం రవీందర్, కొంతం సురేష్, ప్రేమ్ పట్టణ నాయకులు పల్లె మదు, ఖాదర్, ముబాషిర్, అతిక్, జునైద్ ఖాన్ . మాజీ వైస్ నాజ్మీన్ సుల్తానా మోబిన్, మున్సిపల్ కౌన్సిలర్లు హనుమంతు, లైసెట్టి బిక్షపతి, పెంచాల శ్రీధర్, సరేష్ బాబు, పెద్ది వెంకటేష్, పూదరి చంద్రశేఖర్, రేవల్లి స్వామి, కనుకుర్తి కార్తిక్, ఖదీర్ ఖాన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి, పహిలు వార్డు అధ్యక్షులు నాగరాజు, వెన్నం రవీందర్, వడ్డేపల్లి తిరుపతి, వైద శ్రీనివాస్, నెత్తట్ల సతీష్, ఎడ్ల మల్లేశం, కొంతం సురేష్, బొడ్డుపల్లి రమేష్, ప్రేమ్, గండు రంగయ్య లతోపాటు నాయకులు పల్లె మధు, బొంకూరి సుభాష్, గుర్రం అనిల్, బైరం నటరాజ్, బొడ్డుపల్లి రామ్మూర్తి, లవన్ కుమార్, దాసరి శ్రీనివాస్, ముబసీర్, అతిక్, బొంకూరి మధు, ఆదిల్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓమౌజయాః శ్రీలక్ష్మి టీ విందు వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 25 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ ఓమౌజయాః ఆశ్రమం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీలక్ష్మి టీ విందు వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పరార్థ ఓమౌజయులు మాట్లాడుతూ శ్రీప్రభూజీ వారి ఆజ్ఞ మేరకు ప్రతి నెల కృష్ణ ద్వాదశి రోజు సమాజంలో మంచి మార్పు రావాలి అని ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఉదయం నుండి సాయంత్రం4 గంటల వరకు సేవా చేయడం జరిగింది గతంలోనూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. ఈ వేడుకల్లో భక్తోమౌజయులు ప్రజలకు ఉచితంగా టీ ఇచ్చి సద్గురువు శ్రీశ్రీశ్రీ సత్యభగవాన్ శ్రీప్రభూజీ వారి గురించి, ఓమౌజయాః ఏకోపాసన మహాధర్మం సమాచారాన్ని అందించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు ఈ ఎన్నికలు రెఫరండం లాంటివే

**-బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 25 :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచినా ఓడిన ప్రభుత్వానికి వచ్చే నష్టంమేమి లేదనే భావనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డికి పట్టభద్రులు , టీచర్స్ తగిన గుణపాఠం చెప్పాలని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యం లో హుస్నాబాద్ నియోజకవర్గ ముఖ్య నేతలు, పోలింగ్ బూత్ బాధ్యులతో రివ్యూ సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ పట్టభద్రులు , టీచర్స్ అంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లెక్క లేనట్లు ఉందని , అందుకే నిన్నటి సభలో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచిన ఓడిన ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏమీ లేదనే అహంకారంతో ఉన్నారన్నారు. పట్టభద్రుల,టీచర్స్ పట్ల గౌరవం లేదని,సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభు త్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏ ఒక్కరూ విశ్వ సించడం లేదన్నారు.పట్టభద్రులు, టీచర్స్ కూడా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపట్ల విముఖతతో ఉన్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్ట భద్రులు,టీచర్స్ తగిన గుణపాఠం చెప్ప డానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పట్టభద్రులు,టీచర్స్ ఈ ఎన్నికల్లో బిజెపి వైపు ఉన్నారని,కాం గ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదన్నారు.ఎన్నికల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యలు భారీ మెజారిటీతో గెలిచే అవకా శం ఉందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకు పూనుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**-రాజ్యాంగ వ్యతిరేక చర్యలను నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో మాల సంఘాలను బలోపేతంగా నిర్మాణం చేస్తాం**

**-మాల మహానాడు జిల్లా అధ్యక్షులు రోడ్డ రామచంద్రం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 15 :** ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకు పూనుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక చర్యలను నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో మాల సంఘాలను బలోపేతం గా నిర్మాణం చేస్తామని మాల మహా నాడు జిల్లా అధ్యక్షులు రొడ్డ రామచం ద్రం మంగళవారం తెలిపారు. వచ్చేనెల ఐదో తారీకు మూడో నెల 2025 ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అన్ని గ్రామాల మాల సంఘనాయకు లు తప్పకుండా రాగలరు ఆ రోజు కొత్త కమిటీని ఎన్నుకోవడం జరుగుతుంది గతంలో బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మోడీ ఆధ్వర్యంలో మాల సామాజిక వర్గానికి అణిచివేయాలని కుట్రలు చేస్తున్నార న్నారు.వీరి కి బుద్ధి చెప్పాలని మాలల ను కోరారు.మాల సంఘం నిర్మాణం కొరకు మాల విద్యార్థులు మేధావులు ఉద్యోగులు మహిళలు అందరూ వచ్చి సంఘ నిర్మాణంలో భాగస్వాములు కావాలి అని కోరుతున్నా ను జై భీమ్ జై మాల ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు రోడ్డ రామచంద్ర మండల కమిటీ అడ్హాక్ కమీటి కన్వీనర్ ఎడ్ల సందీప్, ప్రతినిధులు జి రవి సురేష్ సూర్యం దేవదానం జగన్ పాల్గొన్నారు.

## బిల్డింగ్ పర్మిషన్ ప్రకారం నిర్మాణాలు చేస్తున్నారా



**చురకలు,విలేకరి,ముస్తాబాద్,ఫిబ్రవరి25 :** ముస్తాబాద్ మండల కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ అనుమతులు పొందకుండానే బిల్డింగ్ కట్టడాలు చేపడుతున్నారు. సిద్దిపేట కామారెడ్డి ప్రధాన రహదారి ఇరువైపులా 60 ఫీట్ల సెట్ బ్యాక్ కు పర్మిషన్ ఉండగా 50 ఫీట్ల లో సెట్ బ్యాక్ లో నిర్మాణం చేపడుతున్నారు అధికారులు పర్మిషన్ ఇచ్చి వదిలేస్తు న్నారు పర్మిషన్ పొందిన నిర్మాణ దారుడు అనుమతులకు విరుద్ధంగా కట్టడాలు చేపడుతున్నారు ఎవరైనా ఫిర్యాదు చేస్తే తాత్కాలికంగా పనులు నిలిపివేయగా వారం రోజుల తర్వాత యధావిధిగా నిర్మాణాలు చేపడుతు న్నారు.మొదట్లో గుర్తించట్లే.. అక్రమ నిర్మాణాలను గుర్తిస్తే కూల్చివేతల వరకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. రహదారి విస్తీర్ణం, భవనం స్థాయి ఆధారంగా సెట్ బ్యాక్ లు, పార్కింగ్ స్థలం కేటాయిస్తున్నారా.. లేదా అనే వాటిని నిర్మాణ దశలోనే గుర్తించాలి.ప్రభుత్వ స్థలాలు, కాల్వలు, శిఖం భూముల్లో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు అందిన వెంటనే అడ్డుకోవాలి. బిల్డింగ్ పర్మిషన్ ప్రకారం నిర్మాణాలు చేస్తున్నారా.. లేదా అని పరిశీలించాలి.ఇలా చేస్తే అక్రమ నిర్మాణాలను అరికట్టే అవకాశం ఉంటుందని ప్రజలు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలను పరిశీలించి వాటిపై చర్యలు చేపట్టి అక్రమ నిర్మా ణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు అంటున్నారు.

## సృజనాత్మకతను వెలికితీసేందుకే..వైజ్ఞానిక ప్రదర్శనలు



**-జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్**

**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 24 :** విద్యార్థుల్లో సృజనాత్మ కతను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు వేదికగా నిలుస్తాయని జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ అన్నారు.ఫిబ్రవరి 28 జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకొని రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను మండల పంచాయతీ అధికారి సుష్మ తో కలిసి ప్రారం భించారు.విద్యార్థులురూపొందించిననమ ూనాలనుఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థి దశ నుంచే సైన్స్ పట్ల ఆసక్తి కనబరచటం ద్వారా నేటి బాలలే భావి శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని అన్నారు. పిల్లలలో సైన్స్ ద్వారా అన్వేషణ దృక్ప థం పెంపొందుతుందన్నారు. విద్యా ర్థులు బంగారు కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునేం దుకు ప్రయత్నిం చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ బొప్పారపు మానస, ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్,ఉపాధ్యాయులు బెజ్జంకి హరిక్రిష్ణ, కడకుంట్ల వినోద్ కుమార్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాడి ఉదయ్‌నందన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 25 :** కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రానికి చెందిన పాడి ఉదయ్ నందన్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం వీణవంక లోని వారి నివాసంలో యఫ్ టీవీ సిబ్బంది గ్రామస్తులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. వారు మాట్లాడుతూ.. గ్రామంలోని యువతకు ఉపాధితో పాటు నిరుపేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుక జరుపుకోవాలని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసారపు ప్రభాకర్, గాండ్ల నారాయణ,అమృత ప్రభాకర్, సమీల్ల ప్రకాష్ (చిట్టి), శ్రీధర్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నాం



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఫిబ్రవరి 25 :** విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని గొల్లపల్లి ఏడి ఈ వరుణ్ కుమార్ అన్నారు. మంగళవారం టిజీఎన్ పిడిసిఎల్ ఆధ్వర్యంలో పెగడపల్లి మండల కేంద్రంలో రూ. 4. 5లక్షల ఏర్పాటు చేసి త్రీఫెన్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను, గొల్లపల్లి మండలంలోని బిబిరాట్పల్లి గ్రామంలో రూ. 1. 5లక్షలతో ఏర్పాటు చేసి ఎస్పిహెచ్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవి కాలం దృష్టి అన్ని గ్రామాల్లో నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏమైనా సమస్యలుంటే టోల్ ఫ్రీ నంబర్ 1912ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెగడపెల్లి ఏఈ వెంకట్రెడ్డి, గొల్లపల్లి ఏఈ రాకేష్ కుమార్, సిబ్బంది రమణ, శ్రీనివాస్, మారుతి, వేణుగోపాల్, భిక్షపతి, మునిరాజ్, రాజేందర్, పర్శురాం తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి పరీక్ష కేంద్రాల పరిశీలన



**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 24 :** రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర,బాలికల పాఠశాలలో పదవతరగతి పరీక్షలు నిర్వహించే కేంద్రాలను జగిత్యాల జిల్లా విద్యాధికారి కె.రాము మంగళవారం పరిశీలించారు.కేంద్రాల్లోని తరగతి గదులు, సి.సి.కేమెరాల అమరిక విద్యుత్ సౌకర్యం, తాగునీటి వసతి, విద్యార్థులు కూర్చునేందుకు వీలుగా బెంచీలు తప్పని సరిగా ఉండాలని అన్నారు. పరీక్షలు రాయు విద్యార్థులకు తగు వసతి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ములస్తం గంగాధర్,ఇంచార్జీ ఉపాధ్యాయులు పి.రాజశేఖర్,ఉపాధ్యాయులు అయిత పద్మ,చెరుకు మహేశ్వర శర్మ,గుండేటి తరంగిణి,ఏనుగు రజిత,కె.ప్రశాంత్ పి.రమేష్, అర్షియాఫర్వీన్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రమేష్, నర్సయ్య,యల్.రాజరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల సమస్యలు పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

**-కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్టభద్రులకు అండగా ఉంటుంది**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 25 :** పట్టభద్రుల సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పరిష్కారం అవుతాయని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలో మంగళవారం రోజున ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మరియు మధర్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పెద్దపల్లి అడ్వకెట్లతో మరియు ప్రైవేట్ టీచర్ల పట్టభద్రులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించి పట్టభద్రులంతా అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ప్రజలందరూ కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా పనిచేయాలని సూచించిన పెద్దపల్లి శు భాకాంక్షలు చింతకుంట విజయరమణ రావు పట్టభద్రులు అందరూ సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అడ్వాకెట్లు, టీచర్లు, పట్టభద్రులు మరియు గోపగాని సారయ్య గౌడ్, ఎండీ మస్రత్, ఉప్పు తాజు, బొడ్డుపల్లి శ్రీనివాస్, నూగిళ్ల మల్లన్న మరియు మధర్ థెరిస్సా కాలేజీ యాజమాన్యం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీడ్కోలు కార్యక్రమం

**-అలరించిన విద్యార్థుల నృత్యాలు**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 25 :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్ శ్యామ్ దాస్ నగర్ గ్రామ పంచాయితీ "పరిధిలోని ప్రముఖ పాఠశాల అయన యూనివర్సల్ ఐ.ఐ.టి. పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం (ఫేర్వెల్ ) వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళ వారం "యూనివర్సల్ ఐ.ఐ.టి. ఫౌండేషన్ హైస్కూల్లో 9. వతరగతి విద్యార్థులు 10.వతరగతి విదార్థులకు వీడ్కోలు పార్టీ ఇవ్వగా పాఠశాల యాజ మాన్యం.. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు పన్నీ గేమ్స్, పాటలు, చమత్కార ప్రశ్నలు అడగడం, ఉపసోపాలు. మొదలైన కార్యక్రమాలు విద్యార్థులు ప్రదర్శించారు. 10. వతరగతి విద్యార్థులు పాఠశాలలో వారి అనుభవాలు గురు, శిష్య సంబంధ బాంధవ్వాల సరించి తమ ఉపన్యాసాలలో వెల్లడించగా అందరి హృదయాలు ఆకర్షించాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గౌరవనీయులు మహమ్మద్ ఇస్మాయిల్ మరియు ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్ మాట్లాడుతూ. పాఠశాల లో నేర్చిన చదువు, అనుభవం, క్రమశిక్షణ వారి పై చదువులకు బాటలు వేస్తుందని భవిష్యత్ అనే భవనానికి పాఠశాల పునాది వారి అద్భుతమైన సందేశాన్ని విద్యార్థులకు అందించారు. దినమంతా ఖుషి ఖుషీగా గడిపి నం కలసికట్టుగా సహపంతి భోజనాలు చేశారు.

# ఉపవాసాలతో సహనం సదాచారం అలవడుతాయి

**-జే ఐ హెచ్ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఇష్రత్ భాను**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (ఖమ్మం) ఫిబ్రవరి 25 :** పరోపకారం అలవర్చుకునేందుకు రమజాన్ నెల ఉపవాసాలు శిక్షణ ఇస్తాయని జమాఅతె ఇస్లామీ హింద్ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి ఇష్రత్ భాను అన్నారు. జమాఅతె ఇస్లామీ హింద్ ఖమం జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్ అధ్యక్షతన మంగళవారం స్థానిక ఉర్దు ఘర్ షాదీఖానా లో నిర్వహించిన రమజాన్ నెల స్వాగత సమావేశంలో ఆమె మాట్లాడుతు దివ్యఖుర్ఆన్ సమస్త మానవాళికంతటికి మార్గదర్శక గ్రంథమ న్నారు. దైవుని అభీష్టం, మానవుని జీవన విధానం తెలియజేసే పవిత్ర గ్రంథమే దివ్య ఖుర్ఆర్. అల్లాహ్ ఆదేశాలు బోధనలు లోకానికి అందిం చిన అధ్యాత్మిక సారం. ఖుర్ఆన్ అంటే పఠించే గ్రంథం. ఈ మాసంలో అధికంగా ఖుర్ఆన్ ఏకాగ్రతతో అర్థం చేసుకుంటూ పఠించాలి దైనందిన కార్యక్రమాలకు తక్కువ సమయాన్ని కేటాయిస్తు మిగిలిన కాలమంతా దైవనామ స్మరణ, ఖుర్ఆన్ పఠన ఆరాధనల్లో గడపాలని అన్నారు. ప్రకృతి వనరులైన గాలి, నీరు, సూర్యరశ్మి ఏవిధంగా మానవాళి సొంతమో ఖుర్ఆన్ గ్రంథమూ అందరి సొంత మని, ఇది ఏ ఒక్కరి సొత్తూ కాదని ఆయన అన్నారు. జీవితంలో ఎన్ని కష్టాలు నష్టాలు, బాధలు వచ్చినా సహనంతో ఓర్చుకునే గుణాన్ని మానసిక దృఢత్వాన్ని రంజాన్ నెల శిక్షణ ఇస్తుందని అన్నారు. జమాఅతె ఇస్లామీ హింద్ మహిళా విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఫహీం సుల్తానా మాట్లాడు తూ రమజాన్ మాసం అందరికి శుభాలు. క్రమశిక్షణ, సహనం, దాతృత్వాల కలయికే రమజాన్ నెల అన్నారు. ఉపవాసాల ప్రత్యేకత, జకాత్ ప్రాముఖ్యత గురించి ముస్లిం మహిళలందరికి అవగాహన ఉండాలన్నారు. రంజాన్ నెలలో ఉపవాసం ఉంటు గర్వం, ఈర్ష్య, చాడీలు చెప్పడం, అసత్యాన్ని పలకడం, అసత్యాన్ని ఆచరించడం మాననివారు ఉపవాసం పాటిస్తున్నట్లు కాదన్నారు. అందుకే ప్రతి వ్యక్తి భక్తిశ్రద్ధలతో ఉపవాసం పాటించాలని అన్నారు. రంజాన్ నెలలో ఉపవాసాలు ఉంటూ ఏ విధంగా అయితే సత్కార్యాలు ధాన ధర్మాలు చేస్తున్నాము మిగతా కాలంలో కూడా అలాగే ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖిల్లా అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్, ఇంద్రనగర్ అధ్యక్షురాలు హుస్సేన్ బీ, ఇస్లాంపేట అధ్యక్షురాలు ఖాసిమ షాహిన్ సభ్యులు సైదా బాను , సీమ అతహర్, షాహెదా సుల్తానా , అఫ్‌రోజ్, హాజిరా, నూరీ అఫ్సా ,నస్రీన్,షాజియా, సమినా, అయిషా , సుమయ్య ఫర్జానా, సీమా, ఫైజా ,నాజియా, జహెరా , ఫాతిమా , మహిళలలు పాల్గొన్నారు.



# నీటి కష్టాలు రాకుండా పెద్ద చెరువులో నీళ్లు నింపాలి



**చురకలు విలేకరి, రాయికల్, ఫిబ్రవరి 24 :** వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో నీటి కష్టాలు రాకుండా పెద్ద చెరువులో నీళ్లు నింపాలని రైతు నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి అన్నారు. రాయికల్ పట్టణ పెద్ద చెరువు ను ఎస్సారెస్పీ డి- 52కెనాల్ అనుసంధానంతో నీరు నింపాలని రాయికల్ తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్ కు మంగళవారం రైతులు వినతి పత్రాన్ని అందించారు. గత సంవత్సరం చెరువులోని నీటి స్థాయి అధికంగా ఉందని ప్రస్తుతం చెరువులోని నీటి భూగర్భ స్థాయికి చేరేలా ఉందని అన్నారు. త్రాగు, సాగునీటి కష్టాలు రాకుండా అధికారులు ముందస్తు అప్రమత్తమై చెరువులో నీళ్లు నింపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుతారి తిరుపతి,ముత్యం రాజు, గంగారెడ్డి,రాము,పడాల గోపి,సత్యం,నరేందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుల అరెస్టు

**చురకలు విలేకరి, బుగ్గారం, ఫిబ్రవరి 25 :** బుగ్గారం మండలం చిన్న పూర్ గ్రామ శివారులో మంగళవారం కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి తనిఖీలు చేశారు . ఈ తనిఖీల్లో భాగంగా సుధాకర్ ,రాజేశం, బుచ్చయ్య ,తిరుపతి నరేష్ ,చిన్న గంగారం, అంజి ,మొగిలి మహేష్, శ్రావణులు పేకాట ఆడుతుండగా పట్టుకొని, వారి నుండి సుమారు 8000 రూపాయలు స్వాధీనం చేసుకుని, నమోదు చేసి దర్యాప్ చేస్తున్నామని ఎస్ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

**-అక్రమంగా ఇసుక తరకిస్తున్న 4 ట్రాక్టర్ల పట్టివేత**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 25 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లికి అంతర్గాం మండలం మొల్మూర్ నుండి అక్రమంగా ఇసుక తరలి స్తున్న నాలుగు ట్రాక్టర్లను సోమ వారం రాత్రి టాస్క్ ఫోర్స్ అధికా రులు రాజారాంపల్లి సమీంలో పట్టుకొని కేసు నమోదు చేశారు. ప్రభుత్వఅనుమతులులేకుండా ఇసుక అక్రమరవాణాకుపాల్పడి తే చట్టరీత్యా చర్యలు తప్పవని హేచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ ఉమాసాగర్,ఆర్ ఐ రాజేశ్వరి, ఏ ఎస్ ఐ శ్రీనివాస్, టాస్కోఫర్స్ అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణిలో తొలి మహిళా రెస్క్యూ ట్రైనర్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 25 :** సింగరేణి లో తొలి మహిళా రెస్క్యూ ట్రైనడ్ పరోన్స్ అంబటి మౌనిక, బాధ్యతలు స్వీకరించారు. అండర్ మేనేజర్ పి వి కె - 5ఇంక్లైన్ మైన్ , కొత్తగూడెం ఇటీవల కొత్తగా అప్పోయింట్మెంట్ ఆయినా అండర్ మేనేజర్ లో అంబటి మౌనిక, ఇంతకు ముందు హెచ్ జెడ్ ఎల్ లో పనిచేస్తున్నప్పుడు రెస్క్యూ లో శిక్షణ పొందారు ,కావున ఈరోజు రెస్క్యూ స్టేషన్ రామగుండంలో రిఫ్రెషర్ ప్రాక్టీస్ కు అటెండ్ కావడం జరిగింది, ఇందుకు గాను సింగరేణి రెస్క్యూ లో కి ఆహ్వానించి రెస్క్యూ యూనిఫామ్ మరియు రెస్క్యూ కిట్టు రెస్క్యూ సూపరింటెండెంట్ శ్రీ. మాధవవా రావు చేతులమీడిగా ఆందించి రెస్క్యూ ఫ్యామిలీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ మాధవరావు మరియు భాస్కర్ రెడ్డి, అడిషనల్ మేనేజర్ మరియి రెస్క్యూ స్టేషన్ బ్రీగాడే పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాలకు ఆలయాల ముస్తాబు

◆కోటిలింగాలలో ఏర్పాట్లు పూర్తి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 25 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల పవిత్ర గోదావరి తీరం, కోటేశ్వరస్వామి ఆలయ పరిసరాలు శివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లతో ముస్తాబైంది.ఇప్పటికే శివరాత్రి సందర్భంగా గోదావరి పుణ్య స్నానాలకు తరలివస్తున్నా బుధవారం తెల్లవారుజాము నుండే భక్తులు కోటిలింగాల కు పోటెత్తనుండడంతో ఆలయ కార్యనిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. వెల్గటూర్ నుండి కోటిలింగాలకు వెళ్లే రహదారిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టారు. వాహనాల పార్కింగ్ కు తగు ఏర్పాట్లు చేశారు. గత శివరాత్రినాడుఅధికసంఖ్య లో భక్తులు రావడంతోవాహ నాల రాకపోకలతో ట్రాఫిక్ జామ్ కావడంతో నానా ఇబ్బందులు పడ్డారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని పోలీసులు సోమవారం రహదా రి,గోదావరి, ఆలయ పరిసరాలను పరిశీలించి కట్టుదిట్టమైన పోలీస్ బందో బస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ విప్ అడ్లూరి ఆదేశాల మేరకు పుణ్య స్నానాలు ఆచరించే భక్తులకు దుస్తుల మార్పిడికి ప్రత్యేక గదులు, మరుగుదొడ్లు, మూత్రశాలలుఏర్పాటు చేశారు. స్నానగట్టాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.శ్రీపార్వతికోటేశ్వరస్వామి ఆలయానికి రంగులు అద్ది విద్యుత్తు ధీపాలతో అలంకరిం చారు. ఆలయంలోశ్రీ కోటేశ్వర స్వామి దర్శించుకునేందుకు భక్తులకు క్యూ లైన్లు ఏర్పాటు చేశారు.ఆలయ పరిసరాల్లో చలువ పదిల్లు, మంచినీటి సౌఖ ర్యంకల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.గోదావరి పుణ్య స్నానాలతోపాటు, పరమశివుని దర్శించుకోవడానికి శివరాత్రి కి అధిక సంఖ్యలో భక్తులు రాను న్నందున భక్తుల కానుకలతో ఆలయానికి ఆధాయం సమకూ రనుండడంతో ఎక్కువ సంఖ్య లో హుండీ లను ఏర్పాటు చేసే చర్యలు చేపడితే బాగుంటుంది. కోటేశ్వర స్వామి ఆలయానికి ఈ మధ్య భక్తుల తాకిడి పెరిగిన హుండీ ఆదాయం మాత్రం పెర గడం లేదు. దీనికి కారణం ఆలయ కార్యనిర్వాహకుల నిర్లక్ష్య మే కారణమని తెలుస్తుంది. భక్తుల కట్నకానుకలు హుండీలో వేసే విదంగా తగు చర్యలుతీసు కోవాలని పలువురు కోరుతున్నారు. కోటిలింగాల తోపాటు శివరా త్రి ఉత్సవాలకు మండలంలోని పలుగ్రామాల్లోనున్న ఆలయాలు ముస్తాబయ్యాయి. మత్తునూర్ గ్రామంలో ముక్తేశ్వర స్వామి , వెల్గటూర్ అమరేశ్వర స్వామి, వెంకటాపూర్ లోని రాజేశ్వర స్వామి తదితర ఆలయాల్లో శివరాత్రి జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శివరాత్రి పర్వదినం భక్తి శ్రద్దలతో జరుపు కొనుటకు, నిశిరాత్రి జాగరణ కోసం భక్తులు తగు ఏర్పాట్లలో నిమగ్నమ య్యారు.



## బిజెపి, బిఆర్ ఎస్ పార్టీల నాయకులు

# నాడు కుస్తీ పడ్డారు ,,,,,, నేడు దోస్తీ కట్టారు ,,,,,

**-బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ను ఓటు అభ్యర్థించిన బిజెపి నాయకులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 25 :**

గతంలో రాష్ట్రంలో అదికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కేంద్రంలో గతంలో ప్రస్తుతం అదికారంలో ఉన్న బిజెపి పార్టీల నాయకులు గతంలో కుస్తీపడగా,,,,,,నేడు దోస్తీ కట్టారు దీంతో పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ను బిజెపి పార్టీ నాయకులు ఓటును అభ్యర్థించారు,బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ ల నాయకులు గోడవకు దిగారు, అంతేకాకుండా బిజెపి పార్టీ నాయకులు తోట ఆగయ్య ఇంటిని ముట్టడించే కార్యక్రమం చేయగా పోలీసులు లాటి చార్జీ చేసి చెదరగొట్టారు.ఈ ఘటనకు పాల్పడిన బిజెపి పార్టీకి చెందిన 23 మంది పై అదికార బిఆర్ఎస్ పార్టీ నాయకుల పిర్యాదు మేరకు ఒత్తడి మేరకు కేసులు పెట్టారు, మాజీ మంత్రి తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ సిరిసిల్ల ఎంఎల్యే కెటిఆర్ ఒత్తడి మేరకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య కు 2 ం 2 గన్మేన్లను పోలీసులు కేటాయించారు,కాగా దీంతో బిజెపి బిఆర్ ఎస్ పార్టీ నాయకుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గు మనే పరిస్థితులు ఏర్పాడ్డాయి ఒకరినొకర్లు ప్రెస్ మిట్టు తీవ్రవిమర్శలు చేసుకున్న నాయకులుఓటు కోపం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యను అభ్యర్థించడం జిల్లా చర్చాంశనీయమైంది,

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 25 :** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ మనుమడు షాజన్ పుట్టినరోజు వేడుకల్లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. జబ్బార్ ఖాన్ కూతురు మెహవీన్– తఫజుల్ నవాజ్ కుమారుడు సాజన్ పుట్టినరోజు వేడుకలు సోమవారం రాత్రి కరీంనగర్లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరై కేక్ కట్ చేసి షాజన్ కు తినిపించి చిన్నారిని దీవించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ఎంపి జమీల్, సుహేల్, అజ్మల్, అఖిల్, షకీల్, వకీల్, అబ్దుల్ అజీజ్, సర్వర్ ఖాన్, షాబాజ్ ఖాన్, అనీష్, మాస్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ,బిఆర్ఎస్

# నిరుద్యోగ యువతకు చేసిందేమిలేదు




**-ప్రభుత్వ విప్ అడ్లూరి**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 25 :** కేంద్రంలో అధికారంలో ఉండి తెలంగాణలో చేసిన అభివృద్ధి ఏమిటో బీజేపీ రాష్ట్రఅధ్యక్షుడు చెప్పాలని,దేవుడి పేరు చెప్పి ఓట్లు అడిగే పార్టీ మాది కాదని, చేసిన పనిని చెప్పుకొని ఓట్లు అడిగే పార్టీ మాదని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ధర్మపురినియోజ కవర్గం ధర్మారం మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశం లోఆయనమాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగులైన యువతను ఆదుకుంటామని 2, లక్షల ఉద్యోగాలుకల్పిస్తామని చెప్పి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఒక్క నిరుద్యోగికి ఉద్యోగం ఇవ్వలేదని, నీళ్లు, నిధులు నియామకాలు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకుంటే అధికారం లోకి వచ్చిన బిఆర్ ఎస్ పార్టీ నిరుగ్యోగుల గురించి కనీసం పట్టించుకోలేదని, ఏ ప్రభుత్వం చెయ్యలేని విధంగా అధికారం లోకి వచ్చిన 14 నెలలలోపు వివిధ శాఖల్లో 56 వేల ఉద్యోగా లు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అడ్లూరి స్పష్టం చేశారు.ఉద్యోగాల కల్పనే కాకుండా ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి యువతకు అండగా ఉండటం జరుగుతుందని,ఈ విషయం పట్టభద్రులైన ఓటర్లు గమనించా లని కోరారు.ప్రతి ఒక్క పట్టభద్రు డు ఆలోచించి కాంగ్రెస్ అభ్యర్థి వి,నరేందర్ రెడ్డి కి మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాల ని కోరారు.ఈ కార్యక్రమంలో ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి




**-ఏ సి పీ మడత రమేష్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) ఫిబ్రవరి 25 :** విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాల సాధనకు మార్గం ఏర్పాటు చేసుకోవాలని గోదావరిఖని ఏ సీ పీ మడత రమేష్ అన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఏ సీ పీ మాట్లాడుతూ తల్లి తండ్రులు ఎంతో కష్ట నష్టాలకు ఓర్చి పిల్లలను ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరికను నిజం చేయాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. నేటి కాలంలో సెల్ ఫోన్లు మంచికి బదులు చేడుకే ఎక్కువ ఉపయోగిస్తున్నారాన్నారు. తప్పుఒప్పులు తెలుసుకొని మంచి వ్యక్తులుగా సమాజం గర్వించే విధంగా ఎదగలన్నారు. కళాశాలలో అధ్యాపకులు చెప్పిన ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. తప్పులు చేస్తేనే తమ దగ్గరకు వస్తారని, ఎలాంటి తప్పులు చేయకుండా ఉంటేనే పోలీస్ స్టేషన్ గడప తొక్కే అవసరం ఉండదన్నారు. నేటి విద్యార్థి దశలో చేసే కొన్ని అనవసర పనులు తాత్కాలికంగా ఆనందం ఇచ్చినా భవిష్యత్తును నాశనం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తాజా,మాజీ ప్రిన్సిపాళ్ళు సయ్యద్ సలీం, అంబరీష్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.